విదేశీ భాష నేర్పించే వెబ్‌సైట్లు ఏవి?

బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్నాను. స్పానిష్ భాషలో సర్టిఫికెట్ కోర్సు చేయాలనుంది. ఆన్‌లైన్‌లో ఈ భాషను ఉచితంగా నేర్పించే వెబ్‌సైట్ల వివరాలు చెబుతారా? – బి.హరిహర్



■ ఇంజినీరింగ్ చదువుతూనే స్పానిష్ భాష నేర్చుకోవాలని అనుకోవడం అభినందనీయం. కనీసం ఒక విదేశీ భాషలో ప్రావీణ్యం సాధిస్తే మీ అంతర్జాతీయ ఉద్యోగావకాశాలు మెరుగవుతాయి. చాలా విదేశీ భాషలను ఆన్‌లైన్ ద్వారా ఉచితంగా నేర్చుకొనే అవకాశం ఉంది. స్పానిష్ భాషను యుడెమి, కోర్స్ ఎరా, ఎడ్‌ఎక్స్‌ల ద్వారా నేర్చుకోవచ్చు. ఇవే కాకుండా ప్రాక్టికల్ స్పానిష్ ఆన్‌లైన్, డుయో లింగో, మెమ్రైస్, బుసూ, ది ఓపెన్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్, ఆన్‌లైన్ ఫ్రీ స్పానిష్, బటర్‌ఫ్లై స్పానిష్, ఫ్లూయెంటూ, లోయెక్సన్, ఫ్యూచర్ లెర్న్, బాబ్బెల్, అలీసన్, స్టడీ స్పానిష్ డాట్ కామ్, ఎడ్యూరెవ్, ఎఫ్‌ఎస్‌ఐ స్పానిష్ ఇలా ఎన్నో వేదికలు ఉన్నాయి. వీటిలో మీకు నచ్చిన వెబ్‌సైట్ నుంచి స్పానిష్ భాషను నేర్చుకోండి.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

నోటిఫికేషన్స్

ఉద్యోగాలు

ఆఫీసర్, సీనియర్ ఆఫీసర్‌లు

ముంబయిలోని సెంట్ బ్యాంక్ హోం ఫైనాన్స్ లిమిటెడ్... దేశవ్యాప్తంగా ఉన్న సీబీహెచ్‌ఎఫ్‌ఎల్ శాఖల్లో కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
● ఆఫీసర్: 31 ● సీనియర్ ఆఫీసర్(హెచ్‌ఆర్/ కంప్లైన్స్): 29
మొత్తం ఖాళీలు: 60. **అర్హత:** ఏదైనా డిగ్రీ, కంపెనీ సెక్రటరీ(ఎగ్జిక్యూటివ్)తో పాటు పని అనుభవం ఉండాలి. **వయసు:** 21-35 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: కంప్యూటర్ ఆధారిత పరీక్ష, ఇంటర్వ్యూ తదితరాల ఆధారంగా
ఆన్‌లైన్ దరఖాస్తు చివరి తేదీ: 11-12-2023.
వెబ్‌సైట్: https://www.cbhfl.com/career.php

వాక్-ఇన్స్

సెయిల్‌లో 57 ప్రొఫిషియన్సీ ట్రైనింగ్ ఆఫ్ నర్సులు

పశ్చిమ్ బెంగాల్ రాష్ట్రంలోని స్టీల్ ఆథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్), దుర్గాపూర్ స్టీల్ ప్లాంట్... ప్రొఫిషియన్సీ ట్రైనింగ్ ఆఫ్ నర్సు ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
1. ప్రొఫిషియన్సీ ట్రైనింగ్ ఆఫ్ నర్సు (పీటీఎన్): 57 పోస్టులు
విభాగాలు: ఐసీయూ/ ఎన్‌ఐసీయూ/ బీఐసీయూ/ సర్జరీ/ ఆర్థోపెడిక్స్ తదితరాలు.
అర్హత: బీఎస్సీ (నర్సింగ్)/ డిప్లొమా ఇన్ జనరల్ నర్సింగ్.
స్టైపెండ్: నెలకు రూ.10,000 చెల్లిస్తారు. **వయసు:** 30 ఏళ్లు మించకూడదు.
ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా. **ఇంటర్వ్యూ తేదీలు:** 11-12-2023 నుంచి 13-12-2023 వరకు.
వేదిక: డీఐవీ స్కూల్, జేఎం సేన్‌గుప్తా రోడ్, బి-జోన్, దుర్గాపూర్.
వెబ్‌సైట్: https://sail.co.in/en/plants/about-durgapur-steel-plant

హైదరాబాద్‌లో మెడికల్ ఆఫీసర్‌లు

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, హైదరాబాద్- తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్: 02 పోస్టులు
అర్హత: ఎంబీబీఎస్.
వేతనం: నెలకు రూ.98,400.
ఇంటర్వ్యూ తేదీ: 12-12-2023.
ప్రదేశం: ఎన్‌ఎఫ్‌సీ గెస్ట్ హౌస్ (గురుకుల్), న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్, ఈసీఐఎల్ ఫ్యాక్టరీ దగ్గర, హైదరాబాద్.
వెబ్‌సైట్: www.nfc.gov.in

ఐఐఓఆర్‌లో జేఆర్ఎఫ్, పీఏ పోస్టులు

హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ సీడ్స్ రిసెర్చ్- తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
1. జూనియర్ రిసెర్చ్ ఫెలో: 01
2. ప్రాజెక్టు అసిస్టెంట్: 02
అర్హత: సంబంధించిన సబ్జెక్టులో బీఎస్సీ/ ఎంఎస్సీతో పాటు పని అనుభవం ఉండాలి.
ప్రోత్సాహకం: జూనియర్ రిసెర్చ్ ఫెలోకు రూ.31,000, ప్రాజెక్టు అసిస్టెంట్ పోస్టుకు రూ.20,000.
వయసు: పురుషులకు 35 సంవత్సరాలు, మహిళలకు 40 ఏళ్లు మించకూడదు.
ఇంటర్వ్యూ తేదీ: 11-12-2023.
ప్రదేశం: ఐకార్-ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ సీడ్స్ రిసెర్చ్, రాజేంద్రనగర్, హైదరాబాద్.
వెబ్‌సైట్: https://icar-iior.org.in/jobs

డేటా లిటరసీ.. మీకుందా?

డేటా లిటరసీ.. మరో కొత్త నైపుణ్యం! కెరియర్ మొదలుపెట్టే వారు నేర్చుకోవాల్సిన స్కిల్స్‌లో ఇదీ ప్రస్తుతం ప్రముఖ పాత్ర పోషిస్తోంది. సమాచార వ్యవస్థ విపరీతంగా వేళ్లూనుకున్న నేటి రోజుల్లో.. కోటానుకోట్లుగా డేటా ప్రతిరోజూ తయారవుతున్న నేపథ్యంలో.. దానితో పనిచేయడం, డేటాను అర్థం చేసుకోవడం అవసరం. మరిన్ని వివరాలు పరిశీలిస్తే...

డేటా వినియోగంతో వ్యాపారాలు, ఉద్యోగాలు చేసే తీరు ఎంతగానో మారిపోయింది. సంస్థలు తమ డేటా నిర్వహించడానికి గతంలో కంటే ఇప్పుడు రెండు రెట్లు అధికంగా ఖర్చు చేస్తున్నట్లు నివేదికలు తెలియజేస్తున్నాయి. ఒక సర్వే ప్రకారం గత ఐదేళ్లలో డేటా లిటరసీ అవసరం సంస్థల్లో 30 శాతానికిపైగా పెరిగింది!

అంటే ఏమిటి?

సాధారణ లిటరసీ అనే పదానికి ఎటువంటి అర్థం ఉందో.. డేటా లిటరసీ కూడా ఇంచుమించు అంతే, సమాచారాన్ని చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం, విశ్లేషించడం, దాన్ని ఆధారంగా చేసుకుని ఇన్‌సైట్స్ తయారుచేయడం.. ఇవన్నీ డేటా లిటరసీలో భాగం. వివిధ ఫార్మాట్లలో అంటే గ్రాఫ్‌లు, చార్టులు, రిపోర్టులుగా ఉన్న డేటాను చదివి అర్థం చేసుకోగలగడం ఇందులో ప్రధానం. ఉదాహరణకు ఒక కంపెనీ వార్షిక ఆర్థిక నివేదికను చదివితే మనకు అర్థం కావాలి. అలాగే డేటాను సమీకరించడం, దాన్ని నిర్వహించడం కూడా వచ్చి ఉండాలి.

ఎందుకు?

పెద్ద పెద్ద వ్యాపారాల్లో నష్టదాయకమైన నిర్ణయాలకు తప్పుడు సమాచారం కూడా కారణం అవుతుంది అనేది ఒక అభిప్రాయం. దీని వల్ల యాజమాన్యాలు నిర్ణయాలు తీసుకోవడంలో ఆలస్యం కావడం తోపాటు ఉత్పత్తి తగ్గిపోవడం, ఆవిష్కరణలు అంతగా ఆదరణకు నోచకపోవడం, మార్కెట్ వ్యూహాలు పనిచేయకపోవడం వంటి రిస్కులు ఎదురవుతాయని సంస్థల విశ్వాసం. అందుకే ఇటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పక్కా సమాచారాన్ని ఇచ్చే మార్కెట్ డేటాను సరిగ్గా ఉపయోగించుకోవాలని భావిస్తున్నాయి. ఇది సంస్థలు, అధికారులు మెరుగైన నిర్ణయాలు తీసుకోవడానికి దోహదం చేస్తుంది.

● బలమైన డేటా లిటరసీ స్కిల్స్ ఉన్నవారికి అధిక వేతనాలు అందించి ఉద్యోగాల్లోకి తీసుకునేందుకు సంస్థలు ఆసక్తి చూపిస్తున్నాయి. ఫేక్ న్యూస్, డీప్‌ఫేక్ వంటివి రాజ్యమేలుతున్న ఈ రోజుల్లో డేటా లిటరసీ అత్యంత అవసరం. ఇది కేవలం సంస్థలు, వ్యాపారాలకే కాదు, వ్యక్తులుగా ఉద్యోగులకు సైతం ఆవశ్యకం. ఏది నిజమో ఏది అబద్ధమో ఏది నమ్మాలో ఏది నమ్మకూడదో తెలుసుకునేందుకు ఆన్‌లైన్ ప్రపంచంలో భద్రంగా మెలిగేందుకు.. డేటా లిటరసీ దోహదం చేస్తుంది.

● డేటా లిటరసీ పొందేందుకు వెర్బల్, న్యూమరికల్, గ్రాఫికల్ పద్ధతుల్లో సన్నద్ధం కావాలి. అంటే టెక్స్ట్స్, నంబర్స్, గ్రాఫిక్స్‌ను చదివి అర్థం చేసుకోవడం సాధన చేయాలి. అయితే ఇదంత సులభమేం కాదు, కానీ అభ్యర్థులు శ్రద్ధ వహించి సాధన చేస్తే తప్పక పట్టు సంపాదించవచ్చు. అలా అని డేటా లిటరసీ టెక్నికల్ నాలెడ్జ్‌కు సంబంధించింది అనుకుంటే పొరపాటే. ఇది డేటాను వినియోగించేందుకు కావాల్సిన నైపుణ్యాలపై ఆధారపడుతుంది.

ఎలా?

రోజువారీ ఉద్యోగాలు, పనుల్లో డేటా లిటరసీ మనకు ఈ కింది విధాలుగా ఉపయోగపడవచ్చు.
● గూగుల్ అనలిటిక్స్ వంటి వెబ్ అనలిటిక్స్ టూల్స్ ఉపయోగించి తయారైన నివేదికలను చదివి అర్థం చేసుకోవడం.
● టాబ్లూ, లుకర్ వంటి బిజినెస్ ఇంటెలిజెన్స్ టూల్స్ ఇచ్చే నివేదికలను చదవగలగడం.
● ఎక్సెల్ లేదా ఎయిర్‌టేబుల్ వంటివి ఉపయోగించి స్ప్రెడ్ షీట్స్ తయారుచేయడం.
● పనిలో మన వద్దనున్న డేటాకు తగిన విజువలైజేషన్ చార్ట్‌ను ఎంచుకోవడం.
● తప్పుదోవ పట్టించేలా, వాస్తవాలకు దూరంగా ఉన్న సమాచారాన్ని గుర్తించడం.
● నిర్ణయాలు తీసుకునే వారు సరైన దిశలో పయనించేలా సమాచార ఆధారిత నివేదికలు తయారుచేయడం.

6 **2022**లో వచ్చిన డేటా హెల్త్ బారోమీటర్ సర్వే ప్రకారం 99 శాతం కంపెనీలు తమ ఎదుగుదలకు డేటా ముఖ్యమని భావిస్తున్నాయి, అదే సమయంలో 97 శాతం కంపెనీలు డేటాను సక్రమంగా వినియోగించుకోవడంలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ఈ సమస్యను అధిగమించడానికి డేటా నైపుణ్యం ఉన్న ఉద్యోగులు అవసరం. 65 శాతం కంపెనీలు ఇప్పటికే డేటా లిటరసీ ప్రోగ్రామ్స్‌ను ప్రవేశపెట్టినట్లు చెబుతున్నాయి.

సంస్థలకు..

నియోగదారులకు మెరుగైన సేవలు అందించడంలోనూ కచ్చితమైన నిర్ణయాలను వేగంగా అమలు చేయడంలోనూ డేటా లిటరసీ ముఖ్యపాత్ర వహిస్తుంది. ఇది ఆవిష్కరణలో అభివృద్ధికి దోహదం చేస్తుంది. ప్రస్తుతం డేటా కల్చర్ సంస్థల్లో ఒక ప్రధానాంశంగా మారింది. ఉద్యోగులందరికీ డేటాను హ్యాండిల్ చేయడం రావాలని యాజమాన్యాలు కోరుకుంటున్నాయి. అంటే అందరూ పూర్తిగా టెక్నికల్ అంశాలపై పట్టు సాధించాలని కాదు, కానీ డేటాను విశ్లేషించడంలో ప్రతి విభాగం వారికీ అవగాహన ఉండాలనేది దీని సారాంశం.

ముఖ్యవిభాగాలు

ఇందులో డేటా రిసోర్సులు, కన్‌స్ట్రక్ట్స్, అనలిటికల్ మెథడ్స్ - టెక్నిక్స్, కేస్ అప్లికేషన్లను వినియోగించడం.. వంటి పలు విభాగాలు ఉంటాయి. డేటా సైంటిస్ట్, డేటా అనాలిసిస్, బిగ్ డేటా... వీటికి పెరుగుతున్న డిమాండ్‌ను గమనిస్తూనే ఉన్నాం. డేటాకు పెరుగుతున్న ప్రాధాన్యానికి ఇదో సూచిక. వివిధ టూల్స్‌ను ఉపయోగించడం, డేటాలో వాడే భాషను నేర్చుకోవడం, మొత్తంగా దీన్ని అర్థం చేసుకోవడంపై ప్రత్యేక శ్రద్ధ కేటాయించడం ద్వారా డేటా లిటరసీపై పట్టు సాధించవచ్చు. మరింత తెలుసుకోవాలి అనుకునేవారి కోసం వివిధ ఆన్‌లైన్ లెర్నింగ్ వేదికల్లో కోర్సులు సైతం అందుబాటులో ఉన్నాయి.

అభ్యర్థులను కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ), స్కిల్‌టెస్ట్, ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్, డాక్యుమెంట్ వెరిఫికేషన్ ద్వారా ఎంపిక చేస్తారు.
మూడు రకాల పోస్టులున్నాయి.

1. **ఆపరేటర్ కమ్ టెక్నీషియన్ (బాయిలర్ ఆపరేటర్):** 20 పోస్టులు. మెట్రిక్యులేషన్‌తోపాటు మెకానికల్/ ఎలక్ట్రికల్/ కెమికల్/ పవర్ ప్లాంట్/ ప్రొడక్షన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్‌లో మూడేళ్ల ఫుల్‌టైమ్ ఇంజినీరింగ్ డిప్లొమా పాసవ్వాలి.
ఫస్ట్‌క్లాస్ బాయిలర్ అటెండెంట్ సర్టిఫికెట్ ఆఫ్ కాంపిటెన్సీ ఉండాలి.
వయసు 16.12.2023 నాటికి 18 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉండాలి.
2. **ఆపరేటర్ కమ్ టెక్నీషియన్ (ఎలక్ట్రికల్ సూపర్‌వైజర్-మైన్స్):** 10 ఖాళీలు. మెట్రిక్యులేషన్, మూడేళ్ల ఫుల్‌టైమ్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ డిప్లొమా పాసవ్వాలి.
ఎలక్ట్రికల్ సూపర్‌వైజరీ సర్టిఫికెట్ (మైనింగ్) ఆఫ్ కాంపిటెన్సీ ఉండాలి.
హెచ్‌టీ/ఎల్‌టీ సిస్టమ్స్/ ఇన్‌స్టలేషన్, మెయింటెనెన్స్; హెచ్‌టీ/ఎల్‌టీ మెషినరీ, ఎక్విప్‌మెంట్స్, గాడ్జెట్స్ ఇన్‌సైడ్/ఔట్‌సైడ్ ప్లాంట్స్, కేబుల్స్, ట్రాన్స్‌ఫార్మర్స్ పనుల్లో ఏడాది ఉద్యోగానుభవం ఉండాలి.
వయసు 18 నుంచి 28 సంవత్సరాల మధ్య ఉండాలి.
3. **అటెండెంట్ కమ్ టెక్నీషియన్ (ట్రెయినీ):** 80 పోస్టులు. మెట్రిక్యులేషన్, ఎలక్ట్రీషియన్/ ఫిట్టర్/ ఎలక్ట్రానిక్స్/ మెషినిస్ట్/ డీజిల్ మెకానిక్/ కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామ్ అసిస్టెంట్/ ఇన్ ఫర్మేషన్ టెక్నాలజీలో ఐటీఐ (ఫుల్‌టైమ్ కోర్సు) పాసవ్వాలి.
వయసు 18 నుంచి 28 సంవత్సరాల మధ్య ఉండాలి.

● గరిష్ఠ వయసులో ప్రత్యేక కేటగిరీలకు చెందిన అభ్యర్థులకు సడలింపులు ఉంటాయి. 16.12.2023 నాటికి సంబంధిత విద్యార్హతలు, పని అనుభవం ఉన్న అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేయాలి.
ఆపరేటర్ కమ్ టెక్నీషియన్ పోస్టుకు జనరల్/ఓబీసీ/ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు దరఖాస్తు రుసుము రూ.500. ఎస్సీ/ఎస్టీ/పీడబ్ల్యూబీడీ/ ఈఎస్ఎం/డిపార్ట్‌మెంటల్ అభ్యర్థులకు రూ.150. అటెండెంట్ కమ్ టెక్నీషియన్ (ట్రెయినీ) పోస్టుకు జనరల్/ఓబీసీ/ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.300. ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూబీడీ/ ఈఎస్ఎం/ డిపార్ట్‌మెంటల్ అభ్యర్థులకు రూ.100.
● కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) ప్రశ్నపత్రం హిందీ/ఇంగ్లిష్ భాషల్లో ఉంటుంది. రెండు పార్టుల్లో కలిపి 100 ఆబ్జెక్టివ్ ప్రశ్నలు. పార్ట్-1లో 50 టెక్నికల్ నాలెడ్జ్ ప్రశ్నలు, పార్ట్-2లో 50 జనరల్ అవేర్‌నెస్ ప్రశ్నలు ఉంటాయి.
● పరీక్ష వ్యవధి 90 నిమిషాలు. అన్‌రిజర్వుడ్/ ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు 50 శాతం, ఎస్సీ/ఎస్టీ/ఓబీసీ (ఎన్‌సీఎల్)/పీడబ్ల్యూబీడీ అభ్యర్థులు 40 శాతం కనీసార్హత మార్కులు సాధించాలి.
● దీనిలో సాధించిన ప్రతిభ ఆధారంగా అభ్యర్థులను 1:3 నిష్పత్తిలో స్కిల్‌టెస్ట్‌కు ఎంపికచేస్తారు.
● స్కిల్ టెస్ట్ అర్హత పరీక్ష మాత్రమే. సీబీటీలో సాధించిన మార్కుల ఆధారంగానే అభ్యర్థుల తుది ఎంపిక ఉంటుంది.

స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్), రవుర్కెలా స్టీల్ ప్లాంట్ 110 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ఇంజినీరింగ్ డిప్లొమా లేదా ఐటీఐ అర్హతతోనే భారీ పారిశ్రామిక సంస్థలో కొలువును సాధించాలనుకునేవారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.



సెయిల్‌లో 110 కొలువులు

● సీబీటీ/స్కిల్/ట్రేడ్ టెస్ట్‌లకు అభ్యర్థులు కాల్ లెటర్/ అడ్మిట్ కార్డ్‌తో హాజరుకావాలి.

గమనించాల్సినవి: అభ్యర్థులు దరఖాస్తును నింపేటప్పుడు ప్రస్తుతం వినియోగిస్తోన్న ఈమెయిల్ ఐడీ, సెల్‌ఫోన్ నంబర్లను మాత్రమే రాయాలి. వీటిని ఏడాదిపాటు మార్చకూడదు.
● కంప్యూటర్ బేస్డ్ టెస్ట్‌ను దేశవ్యాప్తంగా వివిధ నగరాల్లో ఒకేసారి నిర్వహిస్తారు. పరీక్ష తేదీ, సమయం, పరీక్ష కేంద్రాల వివరాలను అడ్మిట్ కార్డ్ ద్వారా తెలియజేస్తారు. ఈ సమాచారాన్ని ఈమెయిల్/ఎస్ఎంఎస్‌ల ద్వారా అభ్యర్థికి తెలియజేస్తారు. అలాగే వెబ్‌సైట్‌లోనూ అందుబాటులో ఉంచుతారు.
● స్కిల్/ ట్రేడ్ టెస్ట్‌కు హాజరైనప్పుడు అభ్యర్థులు విద్యార్హతలు, అనుభవానికి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లను సమర్పించాలి. ఉద్యోగులైతే 'నో అబ్జెక్షన్ సర్టిఫికెట్'ను సబ్మిట్ చేయాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: 16.12.2023
వెబ్‌సైట్: www.sail.co.in

సన్నద్ధత ఎలా?

విద్యార్హతలకు సంబంధించిన సబ్జెక్టులపై గట్టి పట్టు సాధించాలి. ముఖ్యాంశాలను పునశ్చరణ చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన విభాగంలో ఎక్కువ మార్కులు సాధించే అవకాశం ఉంటుంది.
● జనరల్ అవేర్‌నెస్ కోసం ఎస్ఎస్‌సీ లేదా ఇతర పోటీ పరీక్షల పాత ప్రశ్నపత్రాలు చూడొచ్చు. దాంతో ఈ విభాగంలో ప్రశ్నలు ఎలా ఉండబోతాయనే విషయంలో స్పష్టత వస్తుంది. వర్తమానాంశాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా దీంట్లో మార్కులు సాధించవచ్చు. రాష్ట్రీయ, జాతీయ, అంతర్జాతీయ రాజకీయ, ఆర్థిక, సామాజిక విషయాలను గమనిస్తుండాలి. వార్తాపత్రికలు చదవడాన్ని అలవాటు చేసుకోవడం ద్వారా జనరల్ అవేర్‌నెస్‌పై అవగాహన పెంచుకోవచ్చు.
● నెగెటివ్ మార్కులు లేవు. కాబట్టి ఈ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలి. ముందుగా తెలిసిన ప్రశ్నలకు జవాబులు గుర్తించి.. తర్వాత తెలియని వాటికి ప్రయత్నించవచ్చు.

ఫిజికల్ స్టాండర్డ్: పురుష అభ్యర్థుల ఎత్తు 155 సెం.మీ., బరువు 45 కేజీలు ఉండాలి. ఛాతీ 75 సెం.మీ. ఉండి., గాలి పీల్చినప్పుడు 79 సెం.మీ.వరకూ పెరగాలి. మహిళా అభ్యర్థుల ఎత్తు 143 సెం.మీ., బరువు 35 కేజీలు ఉండాలి. అభ్యర్థులకు ఏ విధమైన దృష్టి, వినికిడి సమస్యలూ ఉండకూడదు.

SAIL సెయిల్

తాజా ఇంటర్న్‌షిప్‌లు

ఫైనాన్షియల్ అనలిటిక్స్

సంస్థ: జీన్ లిథోస్ అండ్ కంపెనీ
స్టైపెండ్: నెలకు రూ.9,000
దరఖాస్తు గడువు: డిసెంబరు 6, 2023
అర్హతలు: ఫైనాన్షియల్ అనలిటిక్స్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
☛ internshala.com/i/aa4730

సేల్స్

సంస్థ: సెలిబ్రేర్ స్టైపెండ్: నెలకు రూ.4,000-6,000 దరఖాస్తు గడువు: డిసెంబరు 5, 2023 అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్, హిందీ మాట్లాడటం, సేల్స్ నైపుణ్యాలు
☛ internshala.com/i/5df8cc

పర్చేజ్ మేనేజ్‌మెంట్

సంస్థ: పాటిల్‌కాకి స్టైపెండ్: నెలకు రూ.3,000 దరఖాస్తు గడువు: డిసెంబరు 5, 2023 అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఎంఎస్-ఎక్సెల్
☛ internshala.com/i/2ed700

టీమ్ అడ్మినిస్ట్రేషన్

సంస్థ: హ్యాపీమైండ్
స్టైపెండ్: నెలకు రూ.2,000-3,000
దరఖాస్తు గడువు: డిసెంబరు 5, 2023
అర్హతలు: టీమ్ అడ్మినిస్ట్రేషన్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
☛ internshala.com/i/2f01e2

హ్యూమన్ రిసోర్సెస్

సంస్థ: సొల్యూషన్ గ్రాఫ్
స్టైపెండ్: నెలకు రూ.2,000
దరఖాస్తు గడువు: డిసెంబరు 5, 2023
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎంఎస్-ఎక్సెల్ నైపుణ్యాలు
☛ internshala.com/i/f7f731

వర్క్ ఫ్రమ్ హోమ్ కస్టమర్ రిలేషన్‌షిప్

సంస్థ: యాంట్‌వాక్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: డిసెంబరు 6, 2023
అర్హతలు: క్లయింట్ రిలేషన్‌షిప్, కంటెంట్ రైటింగ్, రిసెర్చ్ అండ్ అనలిటిక్స్ నైపుణ్యాలు
☛ internshala.com/i/e59909

కంటెంట్ రైటింగ్

సంస్థ: వాట్‌ఎపోర్ట్రెయిట్.కామ్
స్టైపెండ్: నెలకు రూ.8,000-16,000
దరఖాస్తు గడువు: డిసెంబరు 6, 2023
అర్హతలు: సీఎస్ఎస్, హెచ్‌టీఎంఎల్, జావా, జావాస్క్రిప్ట్, యూఐ అండ్ యూఎక్స్ డిజైన్ నైపుణ్యాలు
☛ internshala.com/i/8ee14b

డేటా ఎంట్రీ

సంస్థ: డిజిటల్ ఇప్సమ్
స్టైపెండ్: నెలకు రూ.4,000
దరఖాస్తు గడువు: డిసెంబరు 6, 2023
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-ఆఫీస్
☛ internshala.com/i/ae193b

బిజినెస్ డెవలప్‌మెంట్

సంస్థ: మున్షీ స్టైపెండ్: నెలకు రూ.12,000 దరఖాస్తు గడువు: డిసెంబరు 26, 2023 అర్హతలు: అకౌంటింగ్, ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ మాట్లాడటంలో నైపుణ్యం
☛ internshala.com/i/e2a441

రియాక్ట్‌జేఎస్ డెవలప్‌మెంట్

సంస్థ: ఆబ్లిక్ ల్యాబ్స్ స్టైపెండ్: నెలకు రూ.5,000 దరఖాస్తు గడువు: డిసెంబరు 6, 2023 అర్హతలు: జావాస్క్రిప్ట్, నోడ్‌జేఎస్, రియాక్ట్‌జేఎస్, రియాక్ట్ నేటివ్, రిడక్స్, రెస్ట్ ఏపీఐ, వ్యూ జేఎస్ నైపుణ్యాలు
☛ internshala.com/i/f519a3